ప్రజాశక్తి
శనివారం 04 మే 2024
8 పేజీలు
కర్నూలు నంద్యాల





విలపించ్ఛన్

- బ్యాంకుల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణలు
- పండుటాకులకు తప్పని పడిగాపులు



- దేవనకొండ మండలం నరసామల గ్రామానికి చెందిన గాడిదల రంగన్న పత్తికొండ గ్రామీణ బ్యాంకుకు వచ్చారు. పింఛన్ సొమ్ము డ్రా చేయడానికి బ్యాంకుకు వెళితే ఖాతాలో డబ్బులు పెట్టలేని దానికి రూ.2200 జమ చేసుకున్నామని అన్నారు. రూ.800 అకౌంట్లో జమ అయ్యింది. పూట గడవడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక మంది పింఛన్‌దారులకు ఇలాంటి కష్టాలు తప్పడం లేదు...

ఈ నెల పింఛన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదు. బ్యాంకులు, సర్వీస్ కేంద్రాల వద్ద పండుటాకులకు పడిగాపులు తప్పడం లేదు. శుక్రవారం ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అలాంటి దృశ్యాలే కనిపించాయి...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/విలేకరులు

వాలంటీర్ల ద్వారా పింఛన్లను పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేయడంతో గత నెల సామాజిక పింఛన్లను గ్రామ సచివాలయాల్లో పంపిణీ చేశారు. ఈ నెల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. నంద్యాల జిల్లాలో 51,187 మంది పింఛనుదారులు ఉండగా 48,394 మందికి పింఛన్ సొమ్ము జమ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. బ్యాంకు ఖాతాలకు ఈకెవైసి లేకపోవడంతో పండుటాకులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. తమ ఖాతాలో డబ్బులు పడ్డాయో లేదో తెలీక ఆయోమయంలో బ్యాంకుల వద్ద బారులు తీరుతున్నారు. కర్నూలు జిల్లాలో 58,244 పింఛన్లు ఉండగా 54,958 మందికి పింఛన్ జమ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. గంటలకు గంటలు బ్యాంకు వద్ద పడిగాపులు కాసినా చేతికి డబ్బులు అందడం లేదు. అధికారులు మాత్రం పెన్షన్ దారులకష్టాలు పట్టించుకోవడం లేదు. ఎండలు మండిపోతుంటే పింఛన్ డబ్బుల కోసం ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదోని మండలం పెద్ద హరివాణంలోని కెనరా బ్యాంకు వద్ద పింఛనుదారులు ఉదయం నుంచే బారులుతీరారు. రుద్రవరం మండలంలో 16 సచివాలయాల పరిధిలో 6442 పింఛన్లు ఉన్నాయి. కొందరికి బ్యాంకులో పింఛన్ జమ అయినప్పటికీ ఖాతా నెంబర్లు సక్రమంగా లేకపోవడం లావాదేవీలు జరపకపోవడంతో పెన్షన్ డబ్బులు జమ కాలేదు. దీంతో రుద్రవరం కెనరా బ్యాంకు వద్ద లబ్ధిదారులు పడిగాపులు కాశారు. హాలహర్వి ఇండియా బ్యాంకు వద్ద లబ్ధిదారులు బారులు తీరారు. మండలంలోని గూళ్యం నుంచి 12 కిలోమీటర్లు ఎండలో కష్టతరంగా ప్రయాణించి బ్యాంకుకు వచ్చానని పింఛన్‌దారుడు తిప్పన్న తెలిపారు. తుగ్గలి మండలంలో వినియోగదారులు సేవా కేంద్రాల వద్ద పింఛనుదారులు ఉదయం నుంచే బారులు తీరారు. పత్తికొండ మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో 6,736 మంది పింఛనుదారులు ఉన్నారు. పింఛన్ అందక వార్త 3లో



గౌస్‌దేశాయ్‌కి వీరతిలకం దిద్దుతున్న మహిళలు

కల్లూరు అర్బన్ వార్డులపై ప్రత్యేక దృష్టితో
అభివృద్ధి చేస్తాం

- పాణ్యం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం
- డి.గౌస్ దేశాయ్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

గెలిచిన వెంటనే కల్లూరు అర్బన్ వార్డులపై ప్రత్యేక దృష్టిపెట్టి పని చేస్తామని, పాణ్యం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఇండియావేదిక బలపరిచిన సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. 34వ వార్డు, కల్లూరు అర్బన్ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలైన తాగునీరు మురికి కాలువలు పార్కుల సమస్యను తక్షణమే పరిష్కరించి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం 34 వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి డి గౌస్ దేశాయ్‌కి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనారాయణ హస్తం గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. డి.గౌస్ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ పాణ్యం ఇన్చార్జి కురువ రవికుమార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 34 వార్డు లోని శివయ్య నగర్, సంపత్ నగర్, కృష్ణారెడ్డి నగర్, గోపి నగర్, బందావన్ నగర్, నిర్మల్ నగర్ కాలనీలలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పుకళాకారులు, కార్యకర్తల కోలాహలం మధ్య అభ్యర్థి ప్రచారం ఉత్సాహంగా వార్త 3లో



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

రాండమైజేషన్ ద్వారా
పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు పార్లమెంటరీ స్థానానికి సప్లిమెంటరీ రాండమైజేషన్ ద్వారా అదనపు బ్యాలెట్ యూనిట్ కేటాయింపు ప్రక్రియను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కర్నూలు పార్లమెంటరీ స్థానానికి సంబంధించి సప్లిమెంటరీ ఇవిఎం రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారని నిర్వహించారు. డాక్టర్ సృజన మాట్లాడుతూ 16 కంటే (నోటాతో కలిపి) ఎక్కువ మంది అభ్యర్థులు కర్నూలు పార్లమెంటు స్థానాలకు పోటీలో ఉండడం వల్ల అదనపు (రెండవ) బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు వచ్చిందన్నారు. వచ్చిన బ్యాలెట్ యూనిట్ల బెల్ ఇంజనీర్లు ఫస్ట్ లెవల్ చెక్ పూర్తి చేశారన్నారు. కర్నూలు పార్లమెంటు స్థానానికి 19 మంది అభ్యర్థులు , నోటా ఉండడం వల్ల రెండవ బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చెయ్యడానికి సప్లిమెంటరీ ఇవిఎం రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. అనంతరం రాండమైజేషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా అదనపు బ్యాలెట్ యూనిట్లను నియోజకవర్గాలకు కేటాయించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిపిఒ నాగరాజు నాయుడు, మున్సిపల్ సిబ్బంది, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మొహమ్మద్ అక్బర్, బిజెపి ప్రతినిధి సాయిప్రదీప్, టిడిపి ప్రతినిధి ఎల్‌వి.ప్రసాద్, వైసిపి ప్రతినిధి కె.పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో త్రిముఖ పోటీ

- ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న ప్రధాన పార్టీలు
- బలమైన వ్యక్తిని బరిలో దింపిన కాంగ్రెస్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కోడుమూరు నియోజకవర్గంలో ప్రతిముఖ పోటీ నెలకొంది. ఇక్కడ బరిలో నిలిచిన వైసిపి , టిడిపి తమ అభ్యర్థుల గెలుపు కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ ఇండియా వేదిక అభ్యర్థిగా బరిలోకి దింపారు. కర్నూలు జిల్లాలో కోడుమూరు ఎస్‌సి రిజర్వుడ్ నియోజకవర్గంగా ఉంది. ఈ నియోజకవర్గంలో 2,46,632 మంది ఓటర్లు ఉండగా ఇందులో1,23,468 పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు1,23,148 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో కోడుమూరు, గూడూరు, సి. బెలగల్ కర్నూలు రూరల్ మండలాలు, కర్నూలు కార్పొరేషన్‌లో కొంత భాగం ఉన్నాయి.

ప్రజలు అత్యధిక సార్లు కాంగ్రెస్‌ను గెలిపించారు: కోడుమూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఏడుసార్లు గెలుపొంచారు. టిడిపి ఒకసారి గెలుపొందింది. వైసిపి రెండుసార్లు, స్వతంత్రులు రెండు పర్యాయాలు గెలుపొందారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రామాంజనేయులుపై వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ జె.సుధాకర్ గెలుపొందారు.

ప్రస్తుత పరిస్థితి: ఈసారి వైసిపి అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్ స్థానంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సోదరుడు డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను పోటీకి దింపింది. టిడిపి, జనసేన, బిజెపి, కూటమి అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి బరిలో నిలిచారు. ఇండియా వేదిక పార్టీలైన కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ, బలపరిచిన అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ పోటీలో నిలిచారు. మొదటినుంచి నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల నుండి వైసిపి అభ్యర్థులు ఇక్కడి నుండి గెలుపొందుతున్నారు. ప్రస్తుతం అధికార పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు బలమైన కోట్ల కుటుంబంలోని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మద్దతిస్తున్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ, కొత్తకోట ప్రకాష్ రెడ్డి, కోట్ల హరిచక్రపాణి రెడ్డిలు కూడా చేరడంతో అధికార పార్టీ అభ్యర్థికి మరింత బలం చేకూరింది. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్‌తో పాటు ఆయన అనుచర వర్గం అధికార పార్టీ అభ్యర్థికి ప్రచారం చేయడం లేదు. అనేకమంది సుధాకర్ అనుచరులు టిడిపిలో చేరిపోయారు. టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొగ్గుల దస్తగిరికి టిడిపి సీనియర్ నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి మద్దతుతో బరిలో నిలిచారు. ఇక్కడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్న ఆగిపోగు ప్రభాకర్‌కు అధిష్టానం టికెట్ నిరాకరించడంతో విష్ణువర్ధన్ రెడ్డి అనుచరు డైన బొగ్గుల దస్తగిరికి టికెట్ కేటాయి ంచింది. కేంద్ర మాజీమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అనుచరవర్గం కూడా ఈ నియోజక వర్గంలో బలంగా ఉంది. గతంలో ఆయన అభ్యర్థిత్వాన్ని కోట్ల అనుచరవర్గం ప్రభాకర్ వర్గాలు విభేదించాయి. ఇప్పుడు బొగ్గుల దస్తగిరికి కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి వర్గం కూడా మద్దతు పలికింది.

ప్రతి గ్రామంలో బలమైన క్యాడర్ కలిగినటువంటి మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ ఇండియా వేదిక పార్టీలు కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ మద్దతుతో బరిలో నిలిచారు. 2009 ఎన్నికల్లో అప్పటి టిడిపి అభ్యర్థి మణిగాంధీపై కాంగ్రెస్ అభ్యర్థిగా మురళీకృష్ణ గెలుపొందారు. ఇప్పుడు రెండోసారి కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో సిపిఎం, సిపిఐ పార్టీలకు అనేక గ్రామాల్లో కార్యకర్తలు ఉన్నారు. గెలిచి వార్త 5లో



మురళీకృష్ణ



బొగ్గుల దస్తగిరి



ఆదిమూలపు సతీష్

తాగునీటి సమస్య పరిష్కరిస్తేనే ఓటేస్తాం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి గౌస్ దేశాయ్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పెద్దపాడు గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పెద్దపాడులో ప్రధానంగా మూలగేరి, మాలగేరి, మాదిగ పేట, వాటర్ ట్యాంక్ ఏరియాలలో సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కర్నూలుకు కూత వేటు దూరంలో ఉన్న పెద్దపాడు పెద్ద ఎత్తున తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నది. ప్రస్తుతం కర్నూలు కార్పొరేషన్‌లో 36వ వార్డుకు సంబంధించినది. గత 15 సంవత్సరాలుగా పాణ్యం ఎమ్మెల్యేలుగా ఉన్న కాటసాని రాంభూపాల్ రెడ్డి , గౌరు చరిత



తాగునీటి సమస్యను పరిష్కారం చేయలేదని ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రస్తుతం పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో పెద్దపాడు గ్రామంలో శాశ్వత తాగునీటి పరిష్కారానికి సిపిఎం కృషి చేస్తే వారికే తమ ఓటు వేస్తామని ప్రజలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తన ధ్యేయమని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెదపాడు గ్రామాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రోడ్ల అధ్వానంగా ఉన్నాయని, మురుగునీటి కాలువలు నిర్మించాలని,ఇంటి పన్నులు తగ్గించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని, వడ్లోని వంక నుండి వరద నీరు రాకుండా కరకట్ట నిర్మించాలని ప్రజలు తమ సమస్యలను ప్రచార బృందానికి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ వేర్‌హౌస్ హమాలీలు, సిపిఎం నాయకులు గోవిందు, గోపాల్, మద్దిలేటి, గోపి, ఎర్ర నాగరాజు, మౌలాలి, మేస్త్రి నాగరాజు, శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ శీను, డప్పు కళాకారులు రత్నం, రాజు పాల్గొన్నారు.

విల'పింఛన్'

మొదటి పేజీ తరువాయి...

వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్టేట్ బ్యాంక్, గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ సర్వీస్ సెంటర్ల దగ్గర ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో పింఛన్‌దారులు ఇబ్బందులు పడుతున్నారు. బనగానపల్లె పట్టణంలోని యూనియన్ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల వద్ద పింఛన్ డబ్బుల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గుంపులుగా చేరి క్యూ లైన్‌లో ఉక్కపోతతో అల్లాడిపోయారు .రెండు నుండి మూడు గంటలు డబ్బులు డ్రా చేసుకునేందుకు సమయం పడుతుందని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండుటెండలో 10 నుండి 15 కిలోమీటర్ల దూరం నుండి ప్రయాణం చేసి వచ్చి బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసుకునేందుకు గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుందని చెబుతున్నారు. బ్యాంకు ఖాతాల్లో సాంకేతిక లోపాలతో లాక్ పడడం వల్ల నగదు జమ కాలేదని రెండు మూడు రోజులకు గాని డబ్బులు రావని బ్యాంకు సిబ్బంది తెలుపుతుండడంతో వృద్ధులు బ్యాంకుల చుట్టూ తిరిగి వెనుతిరిగి పోతున్నారు. మహానంది మండలంలోని గాజులపల్లి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల వద్ద పింఛన్ డబ్బుల కోసం లబ్ధిదారులు పడిగాపులు కాశారు. మండుటెండలో బ్యాంకుల చుట్టూ పెన్షన్ డబ్బుల కోసం తిరుగుతున్నారు. బండి ఆత్మకూరు బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉన్నాయి. బ్యాంకుల వద్ద పింఛన్ కావాల్సిన లబ్ధిదారులు అకౌంటు పుస్తకాలను లైన్లో పెట్టి గంటలు గంటలు బ్యాంకు వద్ద కూర్చోవడం కనిపించింది. వృద్ధులు పింఛన్ కోసం అవస్థలు పడ్డారు. చాగలమర్రి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద, ఎస్‌బిఐ వినియోగదారుల సేవా కేంద్రాల వద్ద పింఛనదారులు ఉదయం నుంచే పడిగాపులు కాశారు. శ్రీశైలం మండలం సున్నిపెంట, లింగాల గట్టు, శ్రీశైలం నాలుగు సచివాలయాల పరిధిలో 2363 మంది పింఛన్‌దారులు ఉన్నారు. సున్నిపెంటలో ఎస్‌బిఐ, గ్రామీణ బ్యాంకులలో పెన్షన్ దారులు మండు టెండలకు పడరాని పాట్లు పడ్డారు. ఉదయం నుంచే బ్యాంకుల వద్ద పింఛన్‌దారులు బారులు తీరారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మొదటి అంతస్తులో ఉండడం వల్ల మెట్లు ఎక్కలేక వృద్ధులు అగచాట్లు పడ్డారు. పాణ్యం మండలంలో 19 సచివాలయాల పరిధిలో 6400 సామాజిక పింఛన్లు ఉన్నాయి. ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకు వద్ద పింఛన్‌దారులు పడిగాపులు కాశారు. బ్యాంకు ఖాతాలను పునరుద్ధరించడానికి, ఈ కెవైసి చేయించుకునేందుకు బారులు తీరారు.

రెండు రోజుల నుంచి బ్యాంకు చుట్టూ

- షేకంబి, గజ్జహల్లి, హొళగుంద మండలం.



పింఛన్ కోసం గజ్జహల్లి గ్రామం నుండి సుమారుగా 15 కిలోమీటర్లు ప్రయాణం చేసి పెద్ద హరివాణం కెనరా బ్యాంకుకు వచ్చాను. నా వయసు సుమారు 65 సంవత్సరాలు. నాకు తోడుగా నా మనవుని తీసుకువచ్చాను. వాలంటరీ ఉంటే ఉదయం 6 గంటలకు ఇంటికి వచ్చి ఇచ్చేవాళ్లు. గత రెండు రోజుల నుంచి బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా.

వెనక్కి పంపించారు...

- వేలూరు లక్ష్మీదేవి, పత్తికొండ.



పత్తికొండ శారద వద్ధాశ్రమం నుండి పెన్షన్ కోసం బ్యాంకు దగ్గరకు ఉదయం వచ్చాను. అకౌంట్‌కు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని వెనక్కి పంపించారు. ఎండ తీవ్రతతో ఒక్కరు బిక్కిరి అవుతున్నాను.

గంటలు వేచి ఉండాల్సి వస్తోంది

- జాలే ఉసేనమ్మ, బండి ఆత్మకూరు.

ప్రభుత్వం అందించే వృద్ధాప్య పింఛన్‌తో కావలసిన మందులు, సొంత అవసరాలకు ఖర్చు చేసుకునే వాళ్లం. పింఛన్ డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమ చేయడం తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఉష్ణోగ్రతలు పెరిగి ఎండ తాపానికి తట్టుకోలేకపోతున్నాం. బ్యాంకుల వద్ద కూడా సరైన సౌకర్యాలు లేక లైన్‌లో ఖాతా పుస్తకం పెట్టి గంటలు గంటలు వేచి ఉండాల్సి వస్తోంది.

'జగన్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు'

ప్రజాశక్తి - నందవరం

ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైసిపి సీనియర్ నాయకులు కెఆర్.లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కనకవీడు గ్రామంలో 'మేమంతా సిద్ధం' అంటూ ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను గెలిపించుకోవాలని కోరారు. వైస్ ఎంపిపి నడిపి షేక్ సాహెబ్, సర్పంచి మద్దేశ్వరి, నాయకులు వెంకట రాముడు, స్వామి దాసు, మత్తయ్య, బడెప్ప, సత్యరాజు, తిక్కన్న, శివన్న, ఆనంద్, పెద్ద ఈరన్న, సరాయి ఈరన్న, నరసింహులు, వడ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పథకాల గురించి వివరిస్తున్న లక్ష్మి కాంత్ రెడ్డి

కర్ణాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - నందవరం

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని నాగలదిన్నె చెక్ పోస్ట్ దగ్గర పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఎస్ఐ తిమ్మయ్య వివరాల మేరకు... దైవందిన్న, పెసలదిన్నె, టిఎస్ కుళ్లూరు గ్రామాలకు చెందిన బోయ నాగేంద్ర, బోయ గోపాల్, బోయ నరసప్పలు కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా నాగలదిన్నె చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. 384 జాన్స్ ఒరిజినల్ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

సాగింది. ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలు అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిరోజు మంచినీరు రావడంలేదని, మురుగు కాలువల శుభ్రం చేయడం లేదని, పార్కుల అభివృద్ధి సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, పార్కుల్లో అసాంఘిక కార్యక్రమాలు అధికమయ్యాయని వారు అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. శ్రీనివాస్ నగర్‌లో పేదల నివసిస్తున్న అనేకమందికి ఇళ్ల స్థలాలు లేక బాడుగ ఇంట్లో కాపురం ఉంటున్నామన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించే ఏర్పాటు చేయాలని వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా డి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ అర్బన్ కాలనీలో అనేక వార్డులలో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని పాలకులు ,నగరపాలక అధికారులు అభివృద్ధిని మరిచి కమిషన్ వేటలో పడ్డారని అన్నారు. 34 వార్డులో నెలకొన్న సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని, కల్లూరు అర్బన్ వార్డుల అభివృద్ధిపై ప్రత్యేక దష్టి సారిస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ప్రతిరోజు కాలనీలో మంచినీరు , కాలువ శుభ్రం చేసి, వీధిలైట్లు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి పూలు చల్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు బాధ్యులు సి.గురుశేఖర్ వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ చలపతి, రాముడు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లింగన్న, అరుణ, ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, ఎల్లప్ప, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు మహమ్మద్ రఫి, ప్రసాద్, సిపిఎం ఓల్డ్ సిటీ నాయకులు షరీఫ్, మాబుస, రజక వృత్తిదారుల సంఘం న్యూ సిటీ కార్యదర్శి శేషాద్రి, అధ్యక్షుడు రాముడు, ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసులు, అధ్యక్షులు జయమ్మ, నగర నాయకులు మద్దిలేటి, ఎల్లయ్య, కిషోర్, వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందరం, ప్రసాద్, ఆసిఫ్, గోపి, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయిఉదయ్, నరసింహ, రాము, అశోక్, సిఐటియు కరెంట్ స్టోర్ హమాలి యూనియన్ నాయకులు మోహన్, సూరి, నాగరాజు, స్థానిక కాంగ్రెస్ సిపిఎం సిపిఐ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి, వైసిపిలకు గుణపాఠం తప్పదు

- యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు రాముడు యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో యాదవులను రాజకీయంగా గుర్తించడంలో టిడిపి, వైసిపిలు విఫలం చెందాయని, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని యాదవ్ సంఘం జాతీయ అధ్యక్షులు మేకల రాముడు యాదవ్ కోరారు. శుక్రవారం ఆదోనిలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ గెలుపు కోసం యాదవ సంఘం అండగా నిలుస్తుందని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎన్నికలకు ముందు అన్ని రాజకీయ పార్టీల అధినేతలను కలిసి ఎమ్మెల్యే, ఎంపీగా అవకాశం ఇవ్వాలని కోరినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని, ఎన్నికల్లో యాదవ సభ్యులకు తమ వంతు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రమేష్ యాదవ్ మాట్లాడుతూ... కరోనా సమయంలో పేదలకు ఉచిత వైద్యం అందించామని, అభాగ్యులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. సిపిఎం, సిపిఐ నాయకుల సహకారంతో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నామని, ఈ ఎన్నికల్లో తన గెలుపునకు ఓటర్లు మద్దతు ఇవ్వాలని కోరారు. సాయి యాదవ్, హుస్సేనప్ప యాదవ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాముడు యాదవ్

వాలంటీర్ల రాజీనామాలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణంలో 8మంది, చిన్నపెండేకల్‌లో నలుగురు, బసాపురం ఇద్దరు, జాలమంచి 8మంది, గనేకల్ ఒకరు, పెద్దతుంబలం ఒక వాలంటీరు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ విజయ్ శేఖర్, ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిగా చేయడం, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిని గెలిపించడమే తమ ధ్యేయమని తెలిపారు. జగన్ పేదలకు అందించిన సంక్షేమ పథకాలను గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేస్తామన్నారు.



రాజీనామా పత్రాలను చేస్తున్న వాలంటీర్లు

వామ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని భీమాస్ సర్కిల్ వద్ద వామ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని సిఐ గోపి ప్రారంభించారు. మండుటెండల్లో పాదచారుల దాహార్తి తీర్చడానికి తమ వంతు ప్రజా సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని పట్టణ వామ్ అధ్యక్షులు, శిబిరం దాత వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. శుద్ధమైన మినరల్ వాటర్ చలివేంద్రం ద్వారా పంపిణీ చేసి ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నందుకు వామ్ సభ్యులను సిఐ అభినందించారు. వామ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్ గుప్తా, రఘు, డైరెక్టర్లు కె.రాజగోపాల్, వై.వెంకటేశ్వర్లు, వై.రాఘవేంద్ర, కె.రాజేష్, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు మమతాశ్రీ, శ్రీదేవి, డైరెక్టర్లు అనిత పాల్గొన్నారు.

టిడిపిలోకి 50 కుటుంబాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మాలపల్లి గ్రామానికి చెందిన కొందరు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. శుక్రవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఆయన సోదరులు ఎన్.రఘునాథ్ రెడ్డి రామకృష్ణారెడ్డి కుమారుడు రాకేష్ రెడ్డి సమక్షంలో వైసిపి నుంచి 50 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఎం.సురేష్, నాగరాజు, సాయికుమార్, శ్రీరాములు, ఈశ్వర్, పింజరి హుస్సేన్ బాష, రసూల్, మాల సులేకేరి నరసింహులు, తాయప్ప, బసవ, ఆటో మోహన్, సూరి, గిరిలు టిడిపిలో చేరారు. మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, చంద్ర, వీరేష్, లక్ష్మన్న, రంగస్వామి, జయరాముడు, ముత్తురెడ్డి, చావిడి చంద్ర, నరసింహులు, ఆటో హనుమంతు, బిజెపి నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

వివి ప్యాట్‌లో అభ్యర్థుల వివరాలు నమోదు

ప్రజాశక్తి - ఆదోని

వివి ప్యాట్ కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థుల వివరాలు నమోదు చేశామని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. శుక్రవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సిల్వర్ జూబ్లీ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో సాంకేతిక నిపుణులతో ఈవిఎం కమిషినిం గ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కమిషినింగ్ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ఇంజినీర్స్ కంట్రోల్ యూనిట్‌లో అప్‌లోడ్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తహశీల్దార్ హసీనా సుల్తానా, డిప్యూటీ తహశీల్దార్లు రామేశ్వర రెడ్డి, రుద్ర గౌడ్, డిఎల్‌పిఒ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప పాల్గొన్నారు.

వ్యాపారులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే కాటసాని - మండి మర్చంట్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి - బనగానపల్లె

వ్యాపారులకు అన్ని విధాల అండగా ఉంటామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మండి మర్చంట్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్‌తో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.మండి మర్చంట్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేసిన కాటసాని రామిరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వర్తక వ్యాపారులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, అందులో భాగంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్‌కు ఐదు సెంట్ల ప్రభుత్వ భూమిని అందించడమే కాకుండా భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించామన్నారు. పట్టణం అభివృద్ధి చెందితేనే వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కోట్లాది రూపాయలతో పట్టణాన్ని అభివృద్ధి చేశామన్నారు. వ్యాపారస్థులు గుర్తించి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామ సుబ్రహ్మణ్యం, చక్రపాణి, క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవికుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నూకల వెంకటసుబ్బయ్య, నూకల విజయ్ కుమార్, డాక్టర్ రవికుమార్, షేక్ మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- ఆళ్లగడ్డ

కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు శుక్రవారం సాయంత్రం ఆచారి కాలనీలో బూత్ కన్వీనర్ రామాచారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మెంబర్స్ కృష్ణమాచారి, గోపాలచారి, వేణుగోపాల్, పృధ్వి, ప్రసాద్ ఆచారి, మనోహర్ ఆచారి, విజయ్ కుమార్ఆచారి, దేవా, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రజక కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -బనగానపల్లె

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన రజక కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం వెంకటాపురం వైసిపి మాజీ వార్డు మెంబెర్ చాకలి తిరుపతయ్య, చాకలి రమణ, చాకలి వెంకటరాముడు, చాకలి పెద్ద వెంకట రాముడు, మధుశేఖర్, రవికుమార్, సుబ్బరాయుడు, శేఖర్, రమణయ్య, రవికుమార్, సుబ్బలక్ష్మి, తిరుపతమ్మ, పూజిత తదితర కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. వారికి ఇందిరారెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం10 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామన్నారు. టిడిపి నాయకులు గడ్డం చెన్నారెడ్డి, కుమ్మరి రామకృష్ణ, రామసుబ్బారెడ్డి , ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో ఒకటి. అవుకులో ప్రచారం నిర్వహిస్తున్న బీసీ కుటుంబ సభ్యులు.



బిసి.ఇందిరా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

బిసి కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -అవుకు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు నెల నెలా రూ 1500 వారి అకౌంట్లో జమ చేస్తామని బిసి క్షీరారెడ్డి, బిసి మనోరమారెడ్డి అన్నారు. శుక్రవారం అవుకు పట్టణంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. బనగానపల్లె టిడిపి అభ్యర్థిగా బిసి జనార్దన్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు మోట్ల రామిరెడ్డి, యువ నాయకులు కాత్రెడ్డి మల్లికార్జునరెడ్డి, బిసిమౌర్యనాథ్ రెడ్డిలు అవుకు పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనికోరారు. టిడిపి పార్టీ కార్యకర్తలు జనసేన నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిసి కుటుంబ సభ్యులు

సిపిఎంకు పెరుగుతున్న ఆదరణ

ప్రజాశక్తి-గడివేముల

గడివేముల మండలంలోని దుర్వేసి గడిరేవుల గ్రామాలలో శుక్రవారం నాడు పాణ్యం సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ని గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నంద్యాల సిఐటి నాయకులు లక్ష్మణ్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడివేముల మండలంలోని గ్రామాలలో తీవ్ర నీటి సమస్యలు , రైతు కూలీలు కార్మికులు హమాలీల సమస్యలు చాలా ఉన్నాయని గతంలో కూడా సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసి సమస్యలు పరిష్కరించామని రాబోవు రోజుల్లో కూడా సమస్యలను పరిష్కరించేందుకు అన్ని పార్టీల కంటే సిపిఎం ముందుంటుందని ఆయన అన్నారు. ఈసారి ఇండియా కూటమిలో భాగంగా పాణ్యం నియోజకవర్గం అభ్యర్థిగా సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ పోటీ చేస్తున్నందువల్ల కార్మికులు కర్షకులు రైతుల సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎంకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో షఫీ, కాశన్న, రామారావు, గడిగరేవుల, వెంకటయ్య, మరి కొంతమంది అమాలి కార్మికులు ఆటో కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.




ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం కార్యకర్తలు నాయకులు

చంద్రబాబుతోనే పేదల జీవితాల్లో వెలుగులు

- బస్తిపాటి నాగరాజు, బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు జిల్లా గూడూరు మండలంలోని మునగాల, మల్లాపురం గ్రామాల్లో టిడిపి నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి వారు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు భారీ స్వాగతం పలికారు. ప్రచారాల్లో భాగంగా ప్రతి ఇంటికి తెలుగుదేశం పేరుతో డోర్ టూ డోర్ వెళ్లి కూటమి మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు వివరించారు. నాగరాజు, బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించడంలో విఫలం చెందిన జగన్.. తన నియంత పాలనతో ఐదేళ్ల పాటు ప్రజలను కష్టాలపాలు చేసాడని మండిపడ్డారు. సొంత కుటుంబ సభ్యులే జగన్‌కు ఓటు వెయ్యొద్దని చెబుతున్నారంటే ఆయన ఎలాంటోడో అందరూ ఆలోచించాలన్నారు. వైసిపి రాక్షస పాలనతో విసుగు చెందిన ప్రజలు ఆ పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజల బతుకుల్లో వెలుగు వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు సిఎం అవుతారని స్పష్టం చేశారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మండలంలో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి - హొళగుంద

ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని సులవాయి, ములుగుందం, సమతాగేరి, కోగిలతోట, ముద్దటమ్మాగి గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నవీన్ కిషోర్, కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు వెంకటేష్, మారెప్ప, కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులు, ఎఐటియుసి, సిఐటియు, రైతుసంఘం మండల కార్యదర్శులు రంగన్న, నాగరాజు, కృష్ణ, నాయకులు సలాం, ఇనాయతుల్లా, మస్తాన్ వలీ పాల్గొన్నారు.

'టిడిపి అంటేనే సంక్షేమాభివృద్ధి'

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపి అంటేనే సంక్షేమాభివృద్ధికి కట్టుబడి ఉంటుందని మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ తెలిపారు. శుక్రవారం లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో బంటనహాలు, గుమ్మనూరు, కాజీపురం కొట్టాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు, మహిళలకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యఅతిథిగా కుమార్ గౌడ్ తనయుడు మల్లికార్జున గౌడ్ హాజరయ్యారు. టిడిపి నాయకుల సమక్షంలో మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఎంపిటిసి రజిని, సర్పంచులు సుశీలమ్మ, పురుషోత్తం, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, టిడిపి నాయకులు భీమప్ప, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్, తిమ్మయ్య, అంపయ్య, భాస్కర్, సురేష్, బెల్డోన గోవిందు, సోమశేఖర్, మహేష్, నాయుడు, పోతురాజు, రాముడు, జనార్దన్ స్వామి, బోగేష్, నాగిరెడ్డి, పులికొండ, చంద్ర, నరసింహులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కలుదేవకుంట, చిలుకలడోణ, బూదూరు, వగరూరు, తిమ్మాపురం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మంచి జరిగి ఉంటేనే వైసిపికి ఓటు వేయాలని ధైర్యంగా చెప్పిన ఏకైక నేత జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. టిడిపి నాయకులు చెప్పే అబద్ధాలకు మోసపోవద్దని, టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డికి ఇప్పుడే బంధుత్వాలు, బీసీలు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. సేవకునిగా మీతోనే ఉంటానని, మీ ఆశీస్సులతో నాలుగోసారి మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు, ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, కలుదేవకుంట సొసైటీ అధ్యక్షులు కె.రఘునాథ్ రెడ్డి, విఖ్యాత రెడ్డి, మాజీ సర్పంచి జగన్నాథ్ రెడ్డి, రమాకాంత రెడ్డి, లింగప్ప, వెంకట్‌రెడ్డి, నరసప్ప, మల్లికార్జున రెడ్డి, వీరారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

జోరు పెంచిన టిడిపి

ప్రజాశక్తి - నందవరం

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ టిడిపి నాయకులు గ్రామాల్లో ప్రచారంలో జోరు పెంచారు. శుక్రవారం మండలంలోని గురజాల గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి టిడిపి మండల యువ నాయకులు గురురాజ్ దేశాయ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ఐదేళ్ల పాలనలో 'నవరత్నాలు' అంటూ నవ మోసాలు చేసిందని విమర్శించారు. ప్రతి గ్రామంలోనూ సరైన రోడ్లు, తాగునీరు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం మళ్లీ రాకుండా ఉండాలంటే మన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డికి, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మండల నాయకులు ఖాసీంవలీ, చిన్న రాముడు, రైస్‌మిల్ నారాయణ రెడ్డి, తిప్పారెడ్డి, రామన్న గౌడ్, గురజాల నాయకులు శివారెడ్డి, చార్లెస్, జనసేన నాయకులు ఎల్లప్ప, దేశాయ్ యూత్ అధ్యక్షులు సాధిక్, తోట పాండు, కె.శివ, సలీం, సజీవ పాల్గొన్నారు.



పథకాల గురించి వివరిస్తున్న గురురాజ్ దేశాయ్

ఆదరించండి.. అండగా ఉంటాం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో తనను ఆదరించి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అండగా ఉంటానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. శుక్రవారం మండలంలోని బి అగ్రహారం, బైలుప్పల, గంజిహళ్లి గ్రామాల్లో వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో ఆమె మాట్లాడారు. సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. బీసీ మహిళనైన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసి సామాజిక న్యాయం అంటే ఏమిటో జగన్ నిరూపించారని చెప్పారు. నవరత్నాలతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి కొనసాగించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అలాంటి పరిపాలన తిరిగి రావాలంటే, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైసిపి అధికారంలోకి రాగానే ఆగిపోయిన పనులను గ్రామాల్లో ప్రజలకు అవసరమైన పథకాలను పూర్తి చేస్తానని చెప్పారు. నాయకులు బందే నవాజ్, కృష్ణారెడ్డి, నాగేష్ నాయుడు, దొరబాబు నాయుడు, మురళీ నాయుడు, రవికుమార్ నాయుడు, సత్యం స్వామి, రాజగోపాల్ రెడ్డి, పెద్ద నాగిరెడ్డి, అగ్రహారం సర్పంచి రంగారెడ్డి, గంజిహళ్లి తిరుమలరెడ్డి, మహేష్ రెడ్డి, తోలు రాముడు, బందే నవాజ్, ముల్లా రఫీ, బైలుప్పల రవి రెడ్డి, పాండురంగారెడ్డి, సర్పంచి బజారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుట్టా రేణుక

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు, సాయిబాబా, కరి బసన్న గౌడ్, టిప్పు సుల్తాన్, గోపాల్ రెడ్డి, ఈరన్న పేర్కొన్నారు. శుక్రవారం ఎరిగేరి, తోవి బదినేహాల్, కుంటనహాల్, ఉపరహాల్, రౌడూరు, బాపురం, అగసలదిన్నె, లింగాలదిన్నె, కాత్రికి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. జగన్ పాలనలో గ్రామాల్లో కనీసం తాగునీరు కూడా కరువైందని చెప్పారు. అభివృద్ధి లేక గ్రామాలు విలవిల్లాడుతున్నాయని తెలిపారు. పొలాలకు సాగునీరు అందించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఇవ్వాలని కోరారు. గతంలో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి వారిని గుర్తించాలన్నారు. చెన్న బసప్ప, వెంకటపతి రాజు, అడివప్ప గౌడ్, కొత్రేష్ గౌడ్, హాజీ, నవీన్ గౌడ్, దొడ్డనగౌడ్, మాణిక్ బాష, ఆలం, చెంగేరి హుస్సేన్ బాషా, బురదొడ్డి చంద్ర పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న రాఘవేంద్ర రెడ్డి

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి తెలిపారు. శుక్రవారం మండలంలోని చిగిలి, వలగొండ, పుట్టకలమర్రి, ముత్తుకూరు, బిల్లేకల్లు, అట్టేకల్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపికి ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఆలూరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే పెండింగ్‌లో ఉన్న వేదవతి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని హామీఇచ్చారు. అంతకుముందు నాయకులు బాణసంచా కాల్చి, విరుపాక్షికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. జెసిఎస్ జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి, కురువ సంఘం నాయకులు శశికళ, జడ్‌పిటిసి దొరబాబు, కెడిసిసి జిల్లా బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, ఆస్పరి, చిప్పగిరి మండల కన్వీనర్లు పెద్దయ్య, మారయ్య, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జెసిఎస్ మండల కన్వీనర్ బసవ రాజు, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సర్పంచులు తోజాయక్షప్ప, హరికృష్ణ, శ్రీను, ఎంపిటిసిలు రాధాకృష్ణ, మల్లికార్జున, నాయకులు దత్తాత్రేయ రెడ్డి, కేశవ రెడ్డి, నరసింహులు, తిమ్మప్ప, ప్రకాష్, వేణు పాల్గొన్నారు.



ఆస్పరి ప్రచారంలో మాట్లాడుతున్న విరుపాక్షి

చిప్పగిరి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య తెలిపారు. శుక్రవారం నేమకల్లు గ్రామంలో సర్పంచి ప్రేమ్‌కుమార్, కోకన్వీనర్ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బహిరంగ సభలో వారు మాట్లాడారు. పేదలను అక్కున చేర్చుకొని ఆర్థిక చేయూతను అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని తెలిపారు. ధనవంతులను దగ్గర పెట్టుకుని వారిని మరింత ధనవంతులుగా తయారు చేసే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబేనని విమర్శించారు. విశ్వసనీయతకు మారుపేరు జగన్ అని, కుతంత్ర రాజకీయాలకు మారుపేరు చంద్రబాబు అని మండిపడ్డారు. అవసరం ఉన్నప్పుడు వాడుకోవడం, అవసరం తీరాక వెళ్లగొట్టడం ఆయన నైజమని విమర్శించారు. బోగస్ హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని తుంగలో తొక్కడం ఆయనకు అలవాటేనని తెలిపారు.

నేమకల్లు, సంగాలలో విస్తృత ప్రచారం

నేమకల్లు, సంగాల గ్రామాల్లో వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, కో కన్వీనర్ సత్తిరెడ్డి, సర్పంచి ప్రేమ్ కుమార్, ఎంపిటిసిలు సుంకన్న, భీమలింగ ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి విరుపాక్షి భార్య రామాంజనమ్మ, కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే వైసిపికి ఓటు వేయాలని కోరారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కొండా పెద్దన్న, సచివాలయ కన్వీనర్ గిరి, వైసిపి నాయకులు ధర్మేంద్ర, జూటూరు ధనుంజయ, గురుదాసు, మోహన్, హేమంత్, గురునాథ, కొండా శేఖర్, కాజీపురం రమేష్, నాగరాజు, జయరాం, లింగన్న, ఓలయ్య, గుమ్మనూరు సూరి, పులికొండ పాల్గొన్నారు.



చిప్పగిరి ప్రచారంలో మాట్లాడుతున్న విరుపాక్షి

కోడుమూరులో త్రిముఖ పోటీ

మొదటి పేజీ తరువాయి...

తీరుతామని అధికార,ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ సవాల్ విసిరుతున్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఆయన సొంత క్యాడర్ ఇప్పటికీ ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు గుబులు పుట్టిస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థి మురళీకష్ణ ప్రధాన వైసిపి, టిడిపిలకు గట్టి పోటీని ఇస్తున్నారు.

సంవత్సరం	గెలుపొందిన అభ్యర్థి	పార్టీ
2019	డాక్టర్ జె.సుధాకర్	వైసిపి
2014	ఎం.మణి గాంధీ	వైసిపి
2009	పి.మురళీకృష్ణ	కాంగ్రెస్
2004	ఎం.శిఖామణి	కాంగ్రెస్
1999	ఎం.శిఖామణి	కాంగ్రెస్
1994	ఎం.శిఖామణి	కాంగ్రెస్
1989	ఎం.మదన గోపాల్	స్వతంత్ర
1985	ఎం.శిఖామణి	టిడిపి
1983	డి.మునిస్వామి	కాంగ్రెస్
1978	డి.మునిస్వామి	కాంగ్రెస్
1972	దామోదరం మునిస్వామి	కాంగ్రెస్
1967	పి.రాజరత్నరావు	స్వతంత్ర
1962	దామోదరం సంజీవయ్య	కాంగ్రెస్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

సామాన్యుడిని ఆశీర్వదించండి- కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ బాష

ప్రజాశక్తి-ఆళ్లగడ్డ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ అభ్యర్థి బరగోడ్ల హుస్సేన్ బాష అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామలక్ష్మి కొట్టాల, పాలసాగరం, మంగలి కాలని తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తెచ్చుకొని,రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రతి పేద మహిళకు సంవత్సరానికి రూ.లక్ష అకౌంట్‌లో వేస్తామని, రైతులకు సంబంధించిన రూ.2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తెలిపారు. వంట గ్యాస్ సిలిండర్ కేవలం రూ.500కే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రాష్టానికి మొట్ట మొదటి సంతకం ప్రత్యేక హెూదా పైనే పెట్టడం జరు గుతుం దన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ విడుదల చేస్తానని చెప్పి మోసం చేసారన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నట్టేట ముంచిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండలం అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహుడు, రుద్రవరం మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి వేస్లీ, డీసీసీ కార్యదర్శి మహబూబ్ బాష, టౌన్ అధ్యక్షులు చాంద్ బాషా, ఉయ్యాలవాడ మండలం అధ్యక్షులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు



ఇంటింటి ప్రచారంలో హుస్సేన్ బాష

టిడిపి నుండి వైసిపిలోకి వలసలు

ప్రజాశక్తి-బేతంచెర్ల

బేతంచర్ల సంజీవ్ నగర్ కాలనీ నివాసులు మద్దిలేటి స్వామి, మధుకృష్ణ, మధు, రాజు తదితరులు టిడిపి నుండి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వారు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గల రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసిపిలో చేరినట్లు తెలిపారు. భవిష్యత్తులో రాజేంద్రనాథ్ రెడ్డిని గెలిపించుకోవడానికి ఎంపిపి నాగభూషణంరెడ్డి, మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డిలతో కలిసి పని చేస్తామని వారు తెలిపారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేయాలన్నారు.

FORMAT C7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedent could not be selected as candidates

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition(C) no.2192 of 2018 in WP(C) no.536 of 2011.

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

*Name of Election: **A P L A General Elections - 2024**

Name of State/UT : **Andhra Pradesh**

Name of the Constituency: **143-KODUMUR**

Name of Candidate: **P.MURALI KRISHNA**

Sl. No.			
1.	Criminal antecedents		
	a	Nature of the offences	1. For alleged offence U/s 498A, 323, 307 r/w 34 IPC, Section 3 and 4 of D.PAct,Section 3(1)(r) of SC/ST POA Amendment Act 2015. 2. For alleged offece U/s420r/w34 IPC.
	b	Case no.	1. FIRNo.151/2016of Kurnool II Town P.S 2. Private Complaint U/s200Crpc
	c	Name of the Court	1. SC/STSC:28/2016on the file of Hon'ble Special Judge For Trail For SC/ST (POA) Cases-6th Additional District and Sessions Judge. 2. CC:1/2018on the file of Hon'ble Special Judge For Trail For SC/ST (POA) Cases-6thAdditional District and Sessions Judge.
	d	Whether charges have been Framed or not (Yes/No)	YES
	e	Date of conviction, if any	NOT APPLICABLE
	f	Date of punishment undergone, if any	NOT APPLICABLE
	g	Any other information Required to be given	NOT APPLICABLE
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "win ability" at the polls (not more than 100 words)		Very sincere ,widely respected, popular among masses, choice of party workers, contribution to the party, country affairs, any special books, recognitions, etc
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)		Has edge over others, charges levelled are not backed are non substantive, case long pending, party believes that outcome will be not adverse etc.

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

Sd/- S.N. RAJA

General Secretary Incharge (admin & organisation)

Andhra Pradesh Congress Committee

విద్యుద్ఘాతానికి పశుగ్రాసం దగ్ధం

ప్రజాశక్తి -వెలుగోడు

వెలుగోడు పట్టణంలో విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్‌లో తీసుకెళు తున్న (గడ్డి) పశుగ్రాసం దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన కూలీలు ట్రాక్టర్‌లో పశుగ్రాసం వేసుకొని గ్రామ పంచాయతీ మీదుగా వెళ్లే సమయంలో సచివాలయం 1 వద్ద విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో అక్కడ ఎవరికి ఎటువంటి హాని జరగలేదని తెలిపారు. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను సకాలంలో అదుపులోకి తీసుకొచ్చారు. అయితే ఇదే ప్రాంతంలో లారీలు వరి ధాన్యం లోడు వేసుకొని వెళ్లే సమయంలో కూడా విద్యుత్ తీగల ఆటంకం కలిగించిన సంఘటనలు చాలానే ఉన్నాయి.

విద్యుత్ శాఖ ఏఇ - రవీంద్ర నాయక్ : గడ్డి పశుగ్రాసాన్ని కొనుగోలు చేసిన లేదా అమ్మిన వారు గాని అటుగా వెళుతున్న సమయంలో తమరిని సంప్రదిస్తే ఆ సమయంలో విద్యుత్ కనెక్షన్ నిలిపివేస్తామని ని తెలిపారు.

అవాజ్ కమిటీ మహమ్మద్ రఫీ :

గ్రామపంచాయతీ, అరుగుల వద్ద విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ఉన్నాయి. ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులకు వీటిపై చర్యలు చేపట్టాలని పలు సార్లు విజ్ఞప్తి చేశారని తెలిపారు. అయినా చర్యలు శూన్యం. అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి.



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎ.రాజశేఖర్

నిరంతర ప్రజల పక్షాన పోరాడే పార్టీ సిపిఎం

ప్రజాశక్తి-పాణ్యం

నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసేది సిపిఎం అని ఆపార్టీ సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్ అన్నారు. పాణ్యం మండలంలో సిపిఎంకు రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరిగిపోతుందని అన్నారు. ఆయన మాట్లాడుతూ సిపిఎం ఇండియా వేదికలో భాగంగా పాణ్యం నియోజకవర్గంలో పోటీ చేస్తుందన్నారు. అభ్యర్థి గౌస్ దేశాయ్ ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం సాగిస్తున్నారన్నారు. ఆలమూరు, కందికాయ పల్లె గ్రామాలలో సిపిఎం సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, రైతు సంఘం కార్మిక నాయకులు సుధాకర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, రాజ బాబు, రామాంజనేయులు , ప్రజా నాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011(Public Interest Foundation & ors.V..Union of India & Anr.)

Name and address of Candidate : **Anisetty Nageswara Rao,** S/o Anisetty Subbaiah, resident of D.No. 10-384, Subba Rao Peta, Nandikotkur town and Mandal, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518401

Name of Political party : **INDEPENDENT**
(independent candidates should write " Independent" here)

Name of Election : **House of the people**

Name of Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **Anisetty Nageswara Rao** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	A.C.B. KURNOOL RANGE, KURNOOL	2/RCO-KUR/ 2012 CC.No. 99/2013 Special judge for trial of ACB cases, Kurnool.	Trail	Section 465, 468, 471, 120(B), 34, and 109 of IPC. Section 13(2) R/W, 13(1)(d) of PC act 1988.

(B) Details about cases of conviction for criminal offences

Sl	Name of Court and Date(s) of Order (s)	Description of Offence(s) and Punishment imposed	Maximum Punishment imposed
1	Nil	Nil	Nil

Sd/ Anisetty Nageswara Rao
Contesting Candidate
17-Nandyal Parliamentary Constituency

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **B.C. RAMANATHA REDDY** S/O GURREDDY, H.No. 10 - 88, Near Old Bus Stand, B.C. Gurreddy Colony, Banaganapalle Village, Banaganapalle Mandal, Nandyal District,.

Name of political party: **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Parliament General Elections -2024**

Name of Constituency: **17- Nandyal Parliament Constituency**

I, **BC Ramanatha Reddy** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	JFCM Court, Banaganapalle	Fir No.206/ 2018 P.S. Banaganpalle Banaganapalle Village & Mandal, Nandyal Dist	Pending	Section 324 r/w S34 of IPC One Shaik Gounda Hussain Basha @ Gorae Basha , who is a driver of campaign chariot of YSRCP Party candidate lodged complaint that myself along with some others have beaten him with sticks, hands and legs.

Sd/- B.C. RAMANATHA REDDY
17- Nandyal Parliament Constituency



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

- మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి

ప్రజాశక్తి - కౌతాళం

జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపిస్తాయని వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి పేర్కొన్నారు. శుక్రవారం కౌతాళంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించామని, పథకాలు పొందిన ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో రైతుల కోసం ఎత్తిపోతల పథకాలు తీసుకొచ్చినట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం వై.బాలనాగి రెడ్డి కృషి చేశారని తెలిపారు. మంత్రాలయం ఎమ్మెల్యేగా వై.బాల నాగిరెడ్డిని, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, సర్పంచి పాల్ దినకరన్, అవతారం, చౌదరి బసవరాజ్, వెంకట రామరాజు, వడ్డే రాముడు, భీమేష్, వెంకోబా, అబ్దుల్ సమద్, హుసేని, రామకృష్ణ పాల్గొన్నారు.

అధికారం కోసమే సాధ్యంకాని హామీలు

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని జాలవాడి గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావాలంటే బాలనాగిరెడ్డికి ఓటు వేయాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు తమ వెంటే ఉన్నారని తెలిపారు. బీసీలందరూ బాలనాగిరెడ్డిని తమ కుటుంబసభ్యులుగా భావిస్తున్నారని చెప్పారు. టిడిపి బీసీలకు టికెట్ కేటాయించినంత మాత్రాన బీసీలు తమకు వ్యతిరేకంగా ఎవరూ లేరని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో బాలనాగిరెడ్డి నాలుగో సారి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, రామాంజనేయులు, చంద్రశేఖర్, గజేంద్రరెడ్డి, అంజనయ్య, భీమ్‌రెడ్డి, వెంకటేష్, శివ, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్‌రెడ్డి

విలువలతో కూడిన సామాజిక బాధ్యతే జర్నలిజం

- పట్టణ, రూరల్ సిఐలు మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి,

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజలు సమస్యలకు గురయినప్పుడు పత్రికలు, ఛానెళ్ల ద్వారా వార్తల రూపంలో ప్రజాస్వామిక హక్కులను కాపాడే విలువలతో కూడిన సామాజిక బాధ్యతే జర్నలిజమని ఎమ్మిగనూరు అర్బన్ సిఐ మధుసూదన్ రావు, రూరల్ సర్కిల్ సిఐ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులోని అర్బన్ పోలీసు స్టేషన్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సిఐలు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. జర్నలిజమంటే కేవలం వృత్తి మాత్రమే కాదని, ప్రజల సమస్యలను వార్తల రూపంలో ప్రతిభింబించే సామాజిక బాధ్యత అని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా అధ్యక్షులు షబ్బీర్, గౌరవాధ్యక్షులు దేవేంద్ర మూర్తి, తాలూకా ఉపాధ్యక్షులు వై.వెంకటేష్, దండు ఖాజా, సీనియర్ పాత్రికేయులు రంగయ్య, ఖలీల్, వీరేష్ ఆచారి, గోవిందు, ఇలియాస్, ఖాదర్ బేగ్, ట్రెజరర్ గజేంద్ర యాదవ్, ఖాదర్ బేగ్, కె.రాజు, మునీర్, వై.మురళీ, తెలుగు సురేంద్ర, తిమ్మారెడ్డి, గఫూర్, విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్, ప్రయివేట్ లెక్చరర్ నరసింహ నాయుడు, షాహిద్ అఫ్రిది పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో చలివేంద్రం ప్రారంభిస్తున్న సిఐలు

ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత : డీఎస్పీ

ప్రజాశక్తి - ఆదోని

ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని డీఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. శుక్రవారం ఆదోని పట్టణంలో మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకొని ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. అధికారులు కూడా ఓటు హక్కు వినియోగంపై చైతన్యం తీసుకురావాలన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారు కచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఇళ్లకు వెళ్లగానే తల్లిదండ్రులకు ఓటు విలువను తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలన్నారు. ట్రెయినీ డీఎస్పీ ధీరజ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనుపమ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శివ నారాయణ స్వామి

Format C-1

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011(Public Interest Foundation & ors.V..Union of India & Anr.)

Name and address of Candidate :**Kondamadugula Brahmananda Reddy, S/o K.Appi Reddy**, resident of D.No. 1-72A, Pandurangapuram village, Nandyal Mandal and District, Andhra Pradesh State, Pin code: 518502

Name of Political party : **INDEPENDENT**

(independent candidates should write " Independent" here)

Name of Election : **House of the people**

Name of Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **Kondamadugula Brahmananda Reddy** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Judicial First Class Magistrate, Koilakuntla	Crime No.44/ 2021C.C.No. 159/2021	Trail	Sections 498(A) 323, 506, 509 of IPC and 3 & 4 of D.P.Act

(B) Details about cases of conviction for criminal offences

Sl	Name of Court and Date(s) of Order (s)	Description of Offence(s) and Punishment imposed	Maximum Punishment imposed
1	Nil	Nil	Nil

Sd/ Kondamadugula Brahmanada Reddy
Contesting Candidate
17-Nandyal Parliamentary Constituency

Annexure-27
FORMAT C-1
Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **YERRAGUDI MADHU KRISHNA**
Krishnagiri Village, Banaganapalli Mandal, Nandyal District. Andhra Pradesh

Political Party : **Independent**

Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**

Name of the Constituency : **140 - Banaganapalle Assembly Constituency**

I, **YERRAGUDI MADHU KRISHNA** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SL. No	Name of the Court	Case No. & Dated	Status of Case(s)	Sections of the concerned and brief description of offence(s)
1.	IV Spl Court or SC/ST Cases - Cum VI Adj Court Kurnool.	SC/ST No. 74/2021 FIR No. 497/2020	Case is Pending	U/S 506, 509 IPCS & 3(1)(8)(5) of SC/ST (POA) Ammindment Act 2015

Sd/ YERRAGUDI MADHU KRISHNA
140 - Banaganapalle Assembly Constituency

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY** S/o Shiwarama KrishnaReddy alias Guvvala Sivaramakrishna Reddddy, aged about 43 years, Resident of House No: 1/65, pottipadu Village, koilakuntla Mandal, Nandyal District, Andhra Pradesh - 518134,.

Name of political party : **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Assembly General Elections -2024**

Name of Constituency: **140-Banaganapalle Assembly Constituency**

I, **SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Executive Magistrate Koilakuntla	Cr No.24/2023, Koilakuntla Police Station, Koilakuntla Village and Mandal, Nandyal Dist. A.P.	No charge sheet as it is bindover case and is pending.	U/Sec 107 Cr.P.C. Commit a breach of the peace or disturb the public tranquility.
2.	JFCM, Koilakuntla	CC No. 130/2023 and is pending	Pending	U/ Sec 341, 353 r/w 34 IPC wrongfully restrains, Criminal force to deter a public servant from discharge of his duty
3.	JFCM, Koilakuntla	PT vide STC No. 273/2022, Koilakuntla Police Station, Koilakuntla Village and Mandal, Nandyal Dist. A.P.	Pending	U/Sec 9(1) APG (Gambling) Act Found gaming or reasonably suspected to be gaming in any public street
4.	Sub Divisional Executive Magistrate cum RDO, Nandyal	M.C. No.01/2021 dated on 23.09.2021 by the RDO Nandyal	Pending	U/Sec 107 Cr.P.C. Commit a breach of the peace or disturb the public tranquility.

Sd/- SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY
140-Banaganapalle Assembly Constituency



ఇంటింటి ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్

హామీలు నెరవేర్చాం ఆదరించండి: వైసిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

గతంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని, ఇప్పుడు ఇచ్చే హామీలను కూడా అమలు చేస్తామని కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు మండలం ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వారు మాట్లాడారు. వైఎస్. జగన్ మాట ఇచ్చిండంటే, తప్పక నెరవేరుస్తారని గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దేనని అన్నారు. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో కూడా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎంత? ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతభత్యాలు ఎంత? సంక్షేమ బడ్జెట్ కు అయ్యే ఖర్చు ఎంత ? అనేది దృష్టిలో పెట్టుకొని, చేయగలిగింది మాత్రమే చెప్పాడని, తప్పక పథకాలన్నీ నెరవేర్చుతాడని, పేదవారికి లబ్ధి చేకూర్చుతారని అన్నారు. చంద్రబాబు మాయమాటలు చెప్పి, అడ్డగోలు దొంగ హామీలు ఇచ్చి, గతంలో మోసం చేసినట్లు మళ్లీ చేయాలని చూస్తున్నాడని కావున చంద్రబాబు కు, అతని కూటమి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకుండా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఇంటికే వచ్చి జగనన్న వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ లు అందిస్తే, కావాలనే కుట్రలు చేసి కేసులు వేసి, అవ్వ తాతలను కార్యాలయల చుట్టూ తిరిగేలా చేసిన చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను, అవ్వ తాతలను కోరారు.

వైసిపిని గెలిపించండి : డాక్టర్ సతీష్

ప్రజాశక్తి -సి బెళగల్

రాష్ట్రంలో మళ్లీ వైసిపి గెలుపు మీ చేతుల్లోనే ఉందని కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీష్, నాయకులు కొత్తకోట ప్రకాష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బి వై రామయ్య, కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి, మణిగాంధీ పేర్కొన్నారు. శుక్రవారం పోలకల్‌లో సోమేశ్వరస్వామిని దర్శించుకొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందుకున్నారని, వైసిపిని గెలిపిస్తే పథకాలు మళ్లీ అందుతాయన్నారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేయాలన్నారు. ఎంపిపి మునెప్ప, చిన్న కొండయ్య,పులిరాజు, నరసింహులు పాల్గొన్నారు.



ఇంతియాజ్‌కు మద్దతు తెలుపుతున్న వీడియోగ్రాఫర్స్

ఇంతియాజ్‌కు సిటీఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మద్దతు

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని ఫోటో ,వీడియోగ్రాఫర్స్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్‌కు సంపూర్ణ మద్దతును తెలిపారు. అసోసియేషన్ వారు శుక్రవారం నగరంలోని ఎస్‌వి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం వారందరికీ అండగా ఉందని కచ్చితంగా వైసిపికే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. ఇంతియాజ్ మాట్లాడుతూ తాను ఒక ఐఎఎస్ అధికారిగా స్వచ్ఛంద పదవి విరమణ చేసి రాజకీయాల్లోకి సేవ దృక్పథంతో వచ్చానని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యం అని చెప్పారు.

పెద్దకొప్పెర్ల లిఫ్ట్‌ఇరిగేషన్ ఏర్పాటు చేస్తాం : బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పెద్ద కొప్పెర్ల లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోయిలకుంట్ల మండలంలోని వెలగటూరు, పెద్దకొప్పెర్ల, చిన్న కోప్పర్ల, వల్లంపాడు గ్రామాలలో ప్రజా గళం కార్యక్రమం లో బిసి పాల్గొన్నారు. గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా, బైరెడ్డి శబరిని ఎంపీగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వెలగటూరుకు లిఫ్ట్ ఇరిగేషన్ కట్టిస్తామని మాట తప్పిన అసమర్ధడు ఎమ్మెల్యే కాటసాని అని విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఐదు చెక్ డ్యాంలు కట్టించి రైతులకు నీరు ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పెద్దకొప్పెర్ల ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పొలాలకు వెళ్లే దారులను గ్రావెల్ రోడ్ వేస్తామని హామీ ఇచ్చారు. వెలగటూరులో ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పొలాలకు వెళ్లే మాల వాగు దారి, అడ్డ దోవ దారులను గ్రావెల్ రోడ్ వేపిస్తామన్నారు, జమాలయ్య, ఎస్సీ కాలనీలో, స్మశాన వాటిక దగ్గర మిగిలిన సిసి రోడ్స్ వేసి పూర్తి చేస్తామని బిసి హామీ ఇచ్చారు. నిబంధనలు పేరుతో వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందని విమర్శించారు. ప్రతి పథకానికి అనేక నిబంధనలతో ప్రజలను వంచించిందని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలలో అక్రమ కేసులతో రెచ్చగొట్టడమే తమ కర్తవ్యంగా వైసిపి నాయకుల ప్రవర్తించారని విమర్శించారు. బటన్ నొక్కుతా అంటూ డమ్మి బటన్ నొక్కాడన్నారు. ఎన్నికల ముందు మద్య నిషేధం అంటూ మహిళలను దారుణంగా మోసం చేసారని తెలిపారు. మద్యం నిషేధం చేశాకే ఓటు అడుగుతా అని ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని అడుగుతారని వైసిపి నాయకులను ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన , బిజెపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు , ప్రజలు , పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంజామల మండలం రామిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం టిడిపికార్యాలయంలో సంజామల మండలం రామిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మంచాలవీర ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో.కౌలుపల్లె చెంద్రాయుడు, రెడ్డెం రామిరెడ్డి, రెడ్డెం జగన్మోహన్ రెడ్డి, రెడ్డెం మహేశ్వర రెడ్డి, పేట పుల్లయ్య, కౌలుపల్లె కిట్టు, ఉప్పలపాటి సుబ్బారాయుడు, చాకలి ప్రసాద్, తిరుమలప్పగారి గుర్రప్ప, టి.శివన్న, చిక్కేపల్లె రవి, అంపినేని వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, సొగల రాముడు, మన్నెల విజయ్, బిరుసంటి ఓబన్న, బిరుసంటి నడిపి ఓబులేసు తదితర కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. బనగానపల్లె బిసి జనార్దన్ రెడ్డి కి మద్దతుగా కత్తి రామాదాసు, వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం కమ్మ వారి పల్లె, లక్ష్మంపల్లె గ్రామాలకు చెందిన ధర్మ రాయుడు, రామ మోహన్, తలారి శివ కష్ణ, రవి, గోవర్ధన్, సురేష్, కొండయ్య, సూరి, పెద్ద పూజారి తదితరులు వైసిపి వీడి టిడిపిలో చేరారు. వారికి బిసి జనార్దన్ రెడ్డి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు.



బిసి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

కర్నూలు ప్రజలకు ఎల్లప్పడూ అండగా ఉంటాం

భరత్‌తో కలిసి ప్రచారంలో చేసిన బిటి నాయుడు, తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని ఎన్ఆర్ పేటలో టిజి భరత్ భరోసా యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ఎమ్మెల్సీ బిటి నాయుడు, జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. టిజి భరత్ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన చూసిన ప్రజలు తమను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు నరకం చూసిన ప్రజలు టిడిపి విజయాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన వైసిపి మళ్లీ అధికారం అడగటానికి వీల్లేకుండా అరాచక పాలన సాగించిందని మండిపడ్డారు. నగరంలోని ఏ వార్డుకు వెళ్లినా తనకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టో వల్ల ప్రజల జీవితాలు బ్రహ్మాండంగా బాగుపడతాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలుచేయబోతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించబోతుందన్నారు. కర్నూలు ప్రజల మద్దతుతో తాను గెలిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి విక్రమ్ సింగ్, లీగల్ సెల్ నాయకులు దాశెట్టి శ్రీనివాసులు, కౌశిక్, నాగేంద్ర సింగ్, శంకర్ సింగ్, అనురాద, చంద్రశేఖర్, సాయి, విజయ్, చంద్రకాంత్, లక్ష్మన్న, అన్వర్, ప్రవీణ్, వినోద్, సునీల్, నవీన్, తిరుమల్ నాయుడు, బషీరున్, మణి ప్రకాష్, భాస్కర్, పుల్లయ్య నాయుడు, సాయత్ బీ, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, భవానీ శంకర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



టిజి భరత్ గెలుపుకోసం ప్రచారంలో పాల్గొన్న బిటి.నాయుడు, తిక్కారెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా

కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడతానని కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి పి.మురళీకష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కోడుమూరు మండలం పరిధిలోని అనుగొండ అమడగుంట్ల గ్రామాల్లో మురళీకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ, శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఇక్కడ ఎలాంటి అభివద్ధి చేయలేదన్నారు. ఇప్పుడు అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుందన్నారు. తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిపిఎం సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

అభ్యర్థులు రాంపుల్లయ్య యాదవ్, జిలానీబాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇండియా వేదిక తరపున పోటీ చేసిన అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని కర్నూలు ఎంపి అభ్యర్థి పిజి.రాంపుల్లయ్య యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి జిలానీబాష పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు నగరం లో ఎనిమిదో వార్డు దండేగేరిలో కర్నూలు పిజి. రాంపుల్లయ్య యాదవ్, షేక్ జిలానిబాష ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని గెలిపిస్తే తాగునీటి కోసం కర్నూలు ప్రజలు పడుతున్న ఇబ్బంది రీత్య 2వ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మిస్తామన్నారు. కర్నూలు ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. డ్రెయినేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీలు కొత్తవి నిర్మిస్తామన్నారు. కర్నూలు అభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డిసిసి ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ గుప్త జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు ఎ. వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు లోకనాథ్ యాదవ్, ప్రదీప్ యాదవ్, షేక్ మాలిక్‌బాష తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రాంపులయ్యయాదవ్‌కు, జిలానీబాషకు గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు